మంచి చేసిన వారిని గెలిపించండి

- ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్సీ భరత్ దంపతులు



కరపత్ర ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ దంపతులు

శాంతిపురం: ప్రతి కుటుంబానికి మంచి చేసి, వివిధ సంక్షేమ పథకాలతో ఆర్థికంగా ఆదుకున్న వారిని గెలిపించాలని ఎమ్మెల్సీ భరత్, ఆయన సతీమణి దుర్గ కోరారు. శనివారం 30 సొన్నేగానిపల్లెలో ఎమ్మెల్సీ దంపతులు ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎలాంటి వివక్ష లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందించామన్నారు. సొన్నేగానిపల్లె పంచాయతీ ప్రజలకు నేరుగా గత ఐదేళ్లలో 13.03 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో, ఇప్పుడు తమ కుటుంబాలకు జరిగిన మేలును ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు. గత ఎన్నికల హామీల్లో 99 శాతం నెరవేర్చిన జగనన్న త్వరలో మరింత మేలు చేసేలా మ్యానిఫెస్టో విడుదల చేస్తారన్నారు. 2014లో ఎన్నికల్లో అధికారంలోకి టీడీపీ రాగానే ఆ పార్టీ మ్యానిఫెస్టోను వెబ్‌సైట్ నుంచి మాయం చేశారని, హామీలతో ప్రజలను వంచించారని గుర్తు చేశారు. ఓట్ల కోసం మళ్లీ మాయమాటలతో వస్తున్నారని, ఈ పర్యాయం వారికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పేదలకు అండగా ఉన్న పథకాలతోనే రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని నానాయాగీ చేసిన వాళ్లు ఇప్పుడు ప్రజలను కోటీశ్వరులను చేస్తామంటూ కొత్త డ్రామాలు ఆడుతున్నారని అపహాస్యం చేశారు. వీరిని ఓ కంట కనిపెట్టి ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కూతేగానిపల్లెలో రామాలయ నిర్మాణానికి భరత్ రూ.50వేల విరాళాన్ని గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు కృష్ణమూర్తి, పెద్దన్న, నాగమ్మ, ఎంపీటీసీ బాబురెడ్డి, నాయకులు విజయకుమార్, ప్రభాకర్ రెడ్డి, అయ్యప్పరెడ్డి, సుధాకర్‌రెడ్డి, అశ్వత్‌బాబు, సంపంగి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ



ఓటు హక్కుపై నిర్వహిస్తున్న ర్యాలీ

పులిచెర్ల(కల్లూరు): ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపీఎం మధుసూదన్ కోరారు. శుక్రవారం ఓటు హక్కుపై పులిచెర్లలో వెలుగు సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు అనేది ఒక ఆయుధం లాంటిదని, మంచి నాయకుడిని ఎన్నుకోవడానికి వీలుంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీఎం షౌకత్‌అలీ, జేఈ కృష్ణ, సీసీ తేజ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..



పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: ఓటర్లందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ అబ్దుల్ రహీం కోరారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఐకేపీ, ఉపాధి హామీ సిబ్బంది, సంఘమిత్రలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆయుధం ఓటు హక్కు అని, మంచి నాయకులను దీనితో ఎన్నుకోవాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీటీ ఫణికుమార్, ఏపీఎం క్రిష్టప్ప, ఉపాధి హామీ ఏపీఓ చిన్నరెడ్డెమ్మ, వెలుగు సీసీలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి వితరణ



పరీక్షసామగ్రి అందజేస్తున్న అశ్వత్‌బాబు

రామకుప్పం: మండలంలోని కెంపసముద్రం, శాంతిపురం మండలం కొలమడుగు ప్రభుత్వ పాఠశాలలో వైఎస్సార్ సీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు అశ్వత్‌బాబు, అతని మిత్రులు శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని వితరణ చేశారు. పెన్నులు, జామెట్రీ బాక్సులు, పరీక్షల ప్యాడ్లను అందజేశారు. అశ్వత్ మాట్లాడుతూ, పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని ఆదరించండి



ప్రచారం చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్

రామకుప్పం: కుప్పం నియోజక వర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని ఎంపీపీ సుబ్రమణ్యం కోరారు. మండలంలోని బైపరెడ్లపల్లె పంచాయతీలో శుక్రవారం స్థానిక సర్పంచ్ ఆనంద్‌తో కలిసి ఎంపీపీ ఎన్నికల ప్రచారం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను అధికారంలోకి రాగానే నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి జగన్‌మోహన్ రెడ్డిని సీఎం చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ నారాయణస్వామి, స్థానిక నేతలు సుధాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాజశేఖర్, సోమప్ప పాల్గొన్నారు.

పీఈఎస్‌లో అరుదైన ప్లాస్టిక్ సర్జరీ



పీఈఎస్‌లో వైద్యం అందుకున్న గిగారమ్

గుడుపల్లె: ప్రమాదంలో కాలు ఛిద్రమైన వ్యక్తికి అరుదైన ప్లాస్టిక్ సర్జరీ చేసి ప్రాణాలను కాపాడామని పీఈఎస్ ఆసుపత్రి సూపరింటెండెంట్ సుబ్రమణ్యం వెల్లడించారు. శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన తెలిపిన వివరాలు.. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన గిగారమ్ తమిళనాడులోని యలకలనత్తం దగ్గర గ్రానైట్ పనులు చేస్తుండగా కట్టర్ తెగి కాలుపై పడింది. ఈ ప్రమాదంలో కాలు పూర్తిగా ఛిద్రమైంది. దీంతో గత నెల 12న అతడిని పీఈఎస్‌లో చేర్చారు. అతడికి ఎముకలు, కండరాలు, నరాలు పూర్తిగా దెబ్బతిన్నట్లు వైద్యులు ప్రమోద్ వైద్యపరీక్షల్లో తేల్చారు. 25 రోజులు వైద్యసేవలు అందిస్తూ, వివిధ పరీక్షలు చేసి, ఈ నెల 3న మరో కాలు నుంచి కండరాలు తీసి ప్లాస్టిక్ సర్జరీ చేశారు. ప్రమాదంలో ఉన్న వ్యక్తి అతి తక్కువ ఖర్చుతో ఈ శస్త్ర చికిత్స చేసి కోలుకునేలా చేశామని, ప్లాస్టిక్ సర్జరీ చేయడానికి బెంగళూరు నుంచి వైద్యనిపుణులను తీసుకొచ్చినట్టు సూపరింటెండెంట్ చెప్పారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

రామకుప్పం: మండలంలోని కొంగనపల్లెకు దిలీప్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2.40లక్షలు మంజూరైంది. వివరాలు..గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి, నిర్మలమ్మ కుమారుడు దిలీప్ రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రగాయమై ఆస్పత్రిలో చికిత్స పొందాడు. దీంతో దిలీప్ తల్లిదండ్రులు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్సీ భరత్ చొరవతో రూ.2.40 లక్ష మంజూరైంది. దీనికి సంబంధించిన చెక్కును శుక్రవారం ఎమ్మెల్సీ తన క్యాంపు కార్యాలయంలో దిలీప్ తండ్రికి అందజేశారు. తమకు సాయం చేసిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, భరత్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేతలు అరవింద్, ఎంపీ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



తాగునీటి బోరు ప్రారంభించిన ఎమ్మెల్సీ



బోరును ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ భరత్, నాయకులు

శాంతిపురం: మఠం పంచాయతీ కె.పి.మిట్టలో కొత్తగా వేసిన బోరును శుక్రవారం ఎమ్మెల్సీ భరత్ ప్రారంభించారు. గ్రామంలో ఉన్న బోరు పూడుకు పోవడంతో గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన ఎమ్మెల్సీ రూ.5 లక్షల అంచనాతో కొత్తగా బోరు, మోటారును సమకూర్చారు. గ్రామస్తులు ప్రభుత్వానికి, ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న, పీఏసీఎస్ డైరెక్టర్ సైపుల్లా, సర్పంచ్ మురళి, ఎంపీటీసీ చంద్రప్ప పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే వడ్డెరలకు గుర్తింపు




మాట్లాడుతున్న వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న

కుప్పం: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వడ్డెర కులస్తులకు వైఎస్సార్ అధికారంలోకి వచ్చిన తరువాత గుర్తింపు లభించిందని వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. పుట్టపర్తిలో వడ్డెర కులస్తుడు వెంకట్రామయ్య చేత తెలుగుదేశం పార్టీ లక్షలు ఖర్చు పెట్టించి, తీరా ఆయనకు టిక్కెట్ ఇవ్వకుండా మొండిచేయి చూపిందని, అలాగే టీడీపీ తన పాలనలో వడ్డెర కులస్తులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. టీడీపీని ఏళ్ల తరబడి నమ్మి మోసపోతున్న కుప్పం ప్రజానీకం ఇకనైనా మేల్కొనాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా వడ్డెరలు దీనిపై ఆలోచించాలని, మంచి చేస్తున్న జగనన్న ప్రభుత్వానికే అండగా నిలవాలని కోరారు. సమావేశంలో వడ్డెర సంఘ నాయకులు రాజ్‌కుమార్, వీరభద్ర, బాలకృష్ణ, రమణయ్య పాల్గొన్నారు.

టీడీపీ నేత..గుడి చెట్ల ఆరగింత!

- యథేచ్ఛగా భారీ చింత వృక్షం నరికివేత
- అడ్డుకున్న కాగతి ప్రజలు
- స్పందించని రెవెన్యూ అధికారులు

చౌడేపల్లె: ఏళ్లనాటి భారీ వృక్షాలను యథేచ్ఛగా నరికేస్తున్నా, ప్రభుత్వ స్థలాన్ని దర్జాగా ఆక్రమిస్తున్నా రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగతి గ్రామ సమీపంలోని గంగమ్మ గుడికి చెందిన చింతచెట్లను దిగువపల్లెకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు గంగులప్ప దర్జాగా నరికేస్తున్నారని తెలుసుకుని శుక్రవారం కాగతి ప్రజలు అక్కడికి వెళ్లి అడ్డుకున్నారు. అప్పటికే దాదాపు వందేళ్ల నాటి భారీ చింతచెట్టులో సగ భాగం మెషినరీతో కట్ చేసి, చిన్న సైజు దుంగలుగా మార్చారు. ఈ చెట్టును రూ.25వేలకు అమ్మినట్టు తెలియవచ్చింది. అలాగే ఒక నేరేడు చెట్టును సైతం ఇలాగే కట్ చేశారు. గ్రామస్తులకు, టీడీపీ నాయకుడికి నడుమ తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అలాగే కాగతి చెరువు సమీపంలో శ్మశాన స్థల ఆక్రమణకు సైతం పాల్పడ్డాడు. సమాచారం చేరవేయడంతో అక్కడికి చేరుకున్న వీఆర్వో పరిశీలించారు. ఇక, టీడీపీ నేత నరికివేయించి కట్ చేయించిన చింత, నేరేడు చెట్ల కలప రెండు ట్రాక్టర్ల లోడుకు మించి ఉందని గ్రామస్తులు చెప్పారు. చెట్లను నరికివేత, శ్మశాన స్థల ఆక్రమణపై ఉన్నతాధికారులు జోక్యం దీనికి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.



భారీ చింతచెట్టును దుంగలుగా కట్ చేసిన దృశ్యం

ఇంటింటా వైఎస్సార్ సీపీ ప్రచారం



ప్రచారం చేస్తున్న కొండవీటి నాగభూషణం, అమ్ము

పుంగనూరు: వైఎస్సార్ సీపీ ప్రభుతానికి మరోసారి పట్టం కట్టేందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం కోరారు. శుక్రవారం పట్టణంలోని యూబీ కాంపౌండు, బస్టాండు, ఎంబీటీ రోడ్డు ప్రాంతాలలో మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ముతో కలసి ఇంటింటా ప్రచారం చేశారు. కౌన్సిలర్లు సాజిదాబేగం, నరసింహులు, కిజర్‌ఖాన్, రేష్మా, జేపీ యాదవ్, భారతి, నాగభూషణం మాట్లాడారు. ఎన్నికల్లో మాయమాటలు చెప్పే ప్రతిపక్షాలకు గుణపాఠం నేర్పాలని కోరారు.ప్రచారంలో బోయకొండ ఆలయ డైరెక్టర్ రాజేష్, పార్టీ నాయకులు కొండవీటి నరేష్ సురేష్, లక్ష్మణరాజు, మమ్ము, జావీద్, మురళి పాల్గొన్నారు.

హైస్కూలుకు పూర్వ విద్యార్థి వితరణ



వస్తువులను వితరణ చేస్తున్న మంజునాథ్

వి.కోట: విద్యాభివృద్ధికి దాతలు చేసే సాయం వెలకట్టలేనివని నక్కనపల్లె ఉన్నత పాఠశాల టీచర్ల బృందం పేర్కొంది. శుక్రవారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి, లయన్స్‌క్లబ్ కార్యదర్శి మంజునాథ్ రూ.80 వేల విలువ చేసే వాటర్ ట్యాంకు, కంప్యూటర్, కుర్చీలు, బీరువా, ప్రింటర్ , ప్యాడ్లు, పెన్నులు మొదలైన వాటిని వితరణ చేశా రు. మంజునాథ్ మాట్లాడుతూ, తాను బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నానని, తన ఉన్నతికి కారణమైన స్కూలుకు తమవంతు సాయంగా లయన్స్‌క్లబ్ తరపున అందజేసినట్టు చెప్పారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లోకేష్, కోశాధికారి శబరీష్, సభ్యులు భాస్కర్, నగేష్, ముబారక్, జగదీష్, కృష్ణ పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో 401మందికి వైద్య పరీక్షలు



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

రొంపిచెర్ల: రొంపిచెర్ల-2 గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్య శిబిరం నిర్వహించారు. పీహెచ్‌సీ డాక్టర్ వినయ్‌తోపాటు మరో ముగ్గురు డాక్టర్లు మొత్తం 401మందికి 778 రకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇబ్రహీంఖాన్, సీహెచ్‌ఓ కాంతమ్మ, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, ఎంపీహెచ్‌పీలు గీతాశ్రీ, భారతి, ఆరోగ్య కార్యకర్తలు సుమిత్ర, గాయత్రి, వెంకటేశ్వరి పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు



సదుం: కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు



చౌడేపల్లెలో..

సదుం: మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని సీఐ కృష్ణారెడ్డి, ఎస్ఐ మారుతి తెలిపారు. సదుం, రెడ్డివారిపల్లె, పాలమంద, తాటిగుంటపాలెం, బూరగమంద, చీకలచేను, తిమ్మానాయనపల్లెలో శుక్రవారం కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడటమే తమ కర్తవ్యమని సీఐ చెప్పారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారంకేంద్ర బలగాలతో కలిసి ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి, పోలీసులు పోలీస్ స్టేషన్ నుంచి బస్టాండు వరకు, అలాగే మండలంలో సమస్యాత్మక ప్రాంతాలైన గడ్డంవారిపల్లె, పరికిదొన, చారాల, కాటిపేరి, కొత్తకోట తదితర గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ప్రజల్లో ధైర్యం నింపడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్టు సీఐ చెప్పారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ



పట్టాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రమేష్‌బాబు

పెద్దపంజాణి: మండలంలోని కోగిలేరు సచివాలయంలో శుక్రవారం సర్పంచ్ రమేష్‌బాబు చేతుల మీదుగా ఇళ్లపట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ, బసవరాజుకండ్రిగ సమీపంలోని జగనన్న కాలనీలో 50 మంది లబ్ధిదారులకు సంబంధించి ఇంటి పట్టాలను అందజేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో పీఎస్ మహేశ్వర్, వీఆర్వో సుధాకర్, వెల్ఫేర్ అసిస్టెంట్ నజీర్ బాషా, నాయకులు సుబ్రమణ్యం, మునిరాజ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు

జాతీయ లోక్ అదాలత్

పుంగనూరు: పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్న సీనియర్ సివిల్‌జడ్జి వాసుదేవరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌ను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కార్తీక్‌తో కలసి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజీ కాదగిన కేసులను పరిష్కరిస్తామన్నారు. న్యాయవాదులు, అధికారులు, పోలీసులు అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

పలమనేరు: పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు స్థానిక సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

వైఎస్సార్‌సీపీ మోటారు సైకిళ్ల ర్యాలీ



పుంగనూరు: మార్లపల్లెలో..

పుంగనూరు: మండలంలోని ఆరు పంచాయతీలలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ మోటారు సైకిల్ ర్యాలీతో ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించింది. ర్యాలీని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప ఆధ్వర్యంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, పార్టీ మండల కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి నిర్వహించారు. సింగిరింగుంట, ఆరడిగుంట, వనమలదిన్నె, మేలుందొడ్డి, మాగాండ్లపల్లె, ఏటవాకిలి పంచాయతీల్లో ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది యువకులు వాహనాలకు పార్టీ జెండాలు కట్టి గ్రామాలను చుట్టేశారు. వైఎస్సార్‌సీపీ జిందాబాద్...జగనన్న జిందాబాద్...పెద్దిరెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ స్థానిక అధ్యక్షుడు జయరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శులు దేశిదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, పార్టీ నాయకులు రెడ్డెప్ప, నంజుండప్ప, శంకరప్ప, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యం

సదుం: రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప కోరారు. మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు శుక్రవారం వందలాది బైక్‌లతో ర్యాలీ నిర్వహించాయి. ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. పది పంచాయతీల పరిధిలో ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



సదుంలో నిర్వహించిన మోటార్ సైకిళ్ల ర్యాలీ